- 5 నిమిషాల్లోనే గుండెపోటును గుర్తించే టెస్ట్!
- ఆగస్ట్ 11న నీట్-పీజీ.. రెండు షిఫ్టుల్లో పరీక్ష
- బ్రిటన్ కొత్త ప్రధానిగా లేబర్ పార్టీ నేత స్టార్మర్
- ఆగస్టులో మోదీ సర్కార్ కూలొచ్చు! : లాలూ
- పుణె కారు కేసు.. రోడ్డు భద్రతపై బాలుడి వ్యాసం

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శనివారం SATURDAY 6.7.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 11 ‖ వెల (Price) రూ.6.50 | ఆషాఢ మాసం ప్రారంభం

శనివారం, సూర్యోదయం: 5-47, సూర్యాస్తమయం: 6-55. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం శుక్ల పక్షం తిథి: పాడ్యమి తెల్లవారుజామున 4-26 వరకు. నక్షత్రం: పునర్వసు తెల్లవారుజామున 4-48 వరకు. వర్జ్యం: సాయంత్రం 4-28 నుంచి సాయంత్రం 6-06 వరకు. రాహుకాలం: ఉదయం 9-04 నుంచి ఉదయం 10-42 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-47 నుంచి ఉదయం 7-32 వరకు. అమృతకాలం: రాత్రి 2-19 నుంచి రాత్రి 3-58 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసనకు దిగిన బీఆర్‌ఎస్వీ నేతలను అరెస్టు చేస్తున్న పోలీసులు

ఇటు ఆంక్షల ముళ్ల కంచెలు.. అటు స్వాగత గజమాలలు!
ఒకవైపు తెలంగాణ బిడ్డలపై నిర్బంధం!..
మరోవైపు తెలంగాణ మాటే గిట్టనివారికి స్వాగతం!
హైదరాబాద్‌లో శుక్రవారం కనిపించిన భిన్న దృశ్యాలివి.
కాంగ్రెస్ ఏలుబడిలో దిశ మారుతున్న తెలంగాణ ఇది.

కొలువులపై అడగడమే నేరం! హామీలపై ప్రశ్నించడమే పాపం! టీజీపీఎస్సీ ముట్టడికి నిరుద్యోగులు ప్రయత్నించడం కాంగ్రెస్ సర్కారు ఆగ్రహానికి కారణమైంది. ఉద్యోగార్థుల మార్చ్‌పై ఉక్కుపాదం మోపింది. అడుగడుగునా ఆంక్షలు విధించి, పోలీసులను ప్రయోగించింది. కనబడినవారినల్లా అరెస్టు చేసింది. నిరసన తెలుపుకొనే స్వేచ్ఛ ఇస్తామంటూ నమ్మబలికిన ప్రభుత్వ పెద్దలు చివరకు ముళ్ల కంచె విధానాన్నే అవలంబించారు. బారికేడ్లతో నిరసనను అడ్డుకునేందుకు ప్రయత్నించారు.

విద్యార్థినేతల పట్ల కర్కశంగా వ్యవహరించిన పోలీసులు.. నిరసన గొంతుకపై లాఠీలు ఝళిపించారు. వందలమందిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. అంతటి నిర్బంధంలోనూ నిరుద్యోగుల మార్చ్ విజయవంతమైంది. కొలువుల భర్తీ డొల్లతనాన్ని కుండబద్దలు కొడుతూ తెలంగాణ సమాజం ముందు కాంగ్రెస్‌ను దోషిగా నిలబెట్టడంలో నిరుద్యోగ యువత సక్సెస్ అయ్యింది.




# తెలంగాణ బిడ్డలపై నిర్బంధం

## నిరుద్యోగుల మార్చ్‌పై సర్కారు ఉక్కుపాదం.. ప్రజాపాలనలో అణచివేతల పర్వం.. అడుగడుగునా అరెస్టులు


## టీజీపీఎస్సీ ముట్టడి ఉద్రిక్తం.. దారిపొడవునా బారికేడ్లు, ముళ్ల కంచెలు.. పోలీస్ ఆంక్షలపై విమర్శల వెల్లువ

## నిర్బంధంలోనూ మార్చ్ సక్సెస్.. ఉధృత పోరాటంతో ప్రభుత్వం మెడలు వంచుతామని ఉద్యోగార్థుల హెచ్చరిక



శుక్రవారం టీజీపీఎస్సీ ముట్టడిలో పాల్గొని.. పోలీసుల చేతిలో గాయపడిన బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు

- మొలిచిన ఇనుప కంచె




నిరుద్యోగుల మార్చ్ నేపథ్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం వద్ద నిలువెత్తు బారికేడ్లు, గ్రిల్స్‌తో పోలీసులు సృష్టించిన ఇనుప గోడ

### మేం టెర్రరిస్టులమా?

- కొలువులడిగితే కేసులు పెడ్తరా?
- ప్రభుత్వంపై నిరుద్యోగుల ఆగ్రహం
- టీజీపీఎస్సీ వద్ద పోలీసుల ఇనుపగోడ
- బూటుకాళ్లతో గుడిలోకి వెళ్లి మరీ పలువురు విద్యార్థుల అరెస్టు
- లైబ్రరీలు, హాస్టళ్ల వద్దా ఆంక్షలు
- దారినపోయినవారినీ వదల్లేదు
- అనుమానంతో భార్యాభర్తలు, రైతు, జర్నలిస్టులనూ అదుపులోకి..
- మెట్రో స్టేషన్లోకి వెళ్లకుండా ప్రయాణికుల్ని అడ్డుకున్న పోలీసులు

### ఇది ప్రజాకంటక పాలన

ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరితే ఇంత నిర్బంధమా? నిరుద్యోగులను అక్రమంగా అరెస్ట్ చేస్తరా? ప్రచారంలో ఓ మాట, అధికారంలోకి వచ్చాక మరోమాట మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెండు నాల్కల వైఖరి యువతకు అర్థమైంది. ఇది ప్రజాకంటక పాలన.

– బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### నిరసన తెలిపే హక్కు లేదా?

ఓవైపు ప్రజాపాలన అని ప్రచారం చేసుకుంటూనే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల గొంతులు, హక్కులను అణగదొక్కే కుట్రలకు పాల్పడుతున్నది. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు కూడా నిరుద్యోగులకు లేదా? ఇది ప్రజాపాలన కాదు..ముమ్మాటికీ అప్రజాస్వామ్యపాలన!

– మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, జూలై 5 (నమస్తే తెలంగాణ): డిమాండ్ల సాధన కోసం రాష్ట్రంలోని నిరుద్యోగులు కదం తొక్కారు. ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించినా వెనక్కి తగ్గలేదు. ముందస్తు అరెస్టులకు వెరవలేదు. పోలీసుల ఇనుప కంచెలను, ఆంక్షల అడ్డుగోడలను బద్ధలు కొట్టుకుంటూ వేలాది మంది తరలివచ్చి టీజీపీఎస్సీని ముట్టడించారు. ఎన్నికల ముందు అడ్డగోలు హామీలిచ్చి రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోని కాంగ్రెస్‌పై కన్నెర్రజేశారు. తమ డిమాండ్లను పరిష్కరించాల్సిందేనంటూ నిరుద్యోగులు చేసిన నినాదాలతో రాష్ట్రం దద్దరిల్లింది. లాఠీచార్జీలు, అరెస్టులు, నిర్బంధాలతో ప్రభుత్వం దమనకాండ సాగించింది. నిరుద్యోగుల గర్జనతో దిగివచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన ఇంట్లోనే అత్యవసర సమావేశం నిర్వహించారు. తర్వాత తూచ్ అనేశారు. దీంతో తమ డిమాండ్ల సాధనకు 10వ పేజీలో

### ఉద్యోగం రాలేదని యువకుడి ఆత్మహత్య 10

# నోటిఫికేషన్లు మార్చితే రద్దయ్యే ప్రమాదం

## నిరుద్యోగుల డిమాండ్‌పై ముఖ్యమంత్రి హెచ్చరిక
## అసెంబ్లీలో చర్చించాకే జాబ్ క్యాలెండర్: రేవంత్
## ఇప్పటికే 28,942 పోస్టులు భర్తీ చేశామంటూ పాతపాట

### వాయిదా డీఎస్సీనా? గ్రూప్-2నా?



సర్కారును తాకిన నిరుద్యోగుల నిరసన సెగ

ఒక పరీక్ష వాయిదాకు ప్రభుత్వం యోచన 10

# చంద్రబాబుకు స్వాగతం



శుక్రవారం సాయంత్రం జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వద్ద చంద్రబాబు స్వాగత ర్యాలీ

## హైదరాబాద్‌లో ఫ్లెక్సీలు, కటౌట్లతో టీడీపీ కార్యకర్తల హడావుడి
## నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసినా పట్టని జీహెచ్‌ఎంసీ
## చలాన్ల విధింపు, తొలగింపు చర్యలు లేకపోవడంపై విమర్శలు

హైదరాబాద్ సిటీబ్యూరో, జూలై 5 (నమస్తే తెలంగాణ): ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హైదరాబాద్ రాక సందర్భంగా తెలుగు తమ్ముళ్లు చేసిన హడవుడి అంతా ఇంతా కాదు. శనివారం తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశం నేపథ్యంలో చంద్రబాబునాయుడు శుక్రవారం సాయంత్రం 7 గంటలకు బేగంపేటకు వచ్చారు. బేగంపేట నుంచి ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్ మీదుగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి భారీ ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఏపీ సీఎం హోదాలో నగరానికి వచ్చిన సందర్భంగా తెలుగు తమ్ముళ్లు ర్యాలీ మార్గాన్ని పసుపుమయం చేశారు. అడుగడుగునా నిబంధనలకు తిలోదాకాలిచ్చి కటౌట్లు, ఫ్లెక్సీలు ఏర్పాటుచేశారు. వాస్తవానికి హోర్డింగ్‌లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవటానికి జీహెచ్‌ఎంసీ ఈవీడీఎం విభాగానికి నిర్ణీత పన్ను చెల్లించి అనుమతులు పొందాలి. కానీ తెలుగు 12వ పేజీలో

### బాబు-రేవంత్ భేటీకి ప్రజాభవన్‌లో ఏర్పాట్లు 12




## కొత్త సీఈవోగా సుదర్శన్‌రెడ్డి

రాష్ట్ర సర్వీసులకు వికాస్‌రాజ్ 12

స్టీల్, అల్యూమినియం పాత్రలకు

## ఐఎస్‌ఐ గుర్తు తప్పనిసరి 7





ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీలో చేర్చుకోవద్దంటూ గాంధీభవన్ ఎదుట శుక్రవారం పెద్దఎత్తున ఆందోళనకు దిగిన గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు

# అర్ధరాత్రి చీకటి కుట్రలు

## కాంగ్రెస్‌లో చేరిన ఆరుగురు బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు
## నాడు ఎమ్మెల్యే సంజయ్.. నేడు ఎమ్మెల్సీలదీ అదే తీరు
## పార్టీ మారిన నేతల రాజీనామాకు పెరుగుతున్న ఒత్తిడి

హైదరాబాద్, జూలై 5 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్‌కు చెందిన ఆరుగురు ఎమ్మెల్సీలను కాంగ్రెస్ గురువారం అర్ధరాత్రి పార్టీలో చేర్చుకున్నది. రాత్రి ఒంటిగంట సమయంలో పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి తన ఇంట్లో జరిగిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు ఎంఎస్ ప్రభాకర్, భానుప్రసాదరావు, దండె విఠల్, బొగ్గారపు దయానంద్, బస్వరాజు సారయ్య, యెగ్గె మల్లేశంను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో 3వ పేజీలో



గురువారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్సీలు

# నీట్‌ను రద్దు చేయలేం

## సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం స్పష్టీకరణ
## పెద్దఎత్తున అక్రమాలకు ఆధారాలు లేవు
## మొత్తం పరీక్ష రద్దు హేతుబద్ధం కాబోదు
## లక్షల మంది నిజాయితీ అభ్యర్థులకు నష్టం
## వేర్వేరుగా కేంద్రం, ఎన్టీఏ అఫిడవిట్లు

న్యూఢిల్లీ, జూలై 5: లీకేజీ, అక్రమాల ఆరోపణల మధ్య వివాదంలో చిక్కుకొన్న నీట్ యూజీ-2024 పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) శుక్రవారం సుప్రీంకోర్టులో అఫిడవిట్లు దాఖలు చేశాయి. మే 5న నిర్వహించిన నీట్ యూజీ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను ఈ సందర్భంగా వ్యతిరేకించాయి. నీట్ పరీక్షను రద్దు చేయడం హేతుబద్ధం కాదని స్పష్టం చేశాయి. పరీక్షను రద్దు చేయడం వల్ల ప్రతికూల ప్రభావం పడుతుందని, లక్షల మంది నిజాయితీ అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతారని, వారి ప్రయోజనాలు దెబ్బతింటాయని పేర్కొన్నాయి. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ పరీక్షలో పెద్దఎత్తున అక్రమాలు, ఉల్లంఘనలు జరిగినట్టు ఆధారాలు లేవని ఈ సందర్భంగా అఫిడవిట్లలో పేర్కొన్నాయి. వివిధ రాష్ట్రాల్లో 7వ పేజీలో



మానవ హక్కుల కమిషన్ కార్యాలయం వద్ద బాధితుడు కనకయ్య, ప్రజా సంఘాల నాయకులు

# గిరిజన కూలీపై పోలీస్ దాష్టీకం

## చెయ్యని తప్పు ఒప్పుకోవాలని చిత్రహింసలు
## బర్లు దొంగిలించాడంటూ రెండుసార్లు థర్డ్‌డిగ్రీ
## తనకేమీ తెలియదన్నా విన్పించుకోని పోలీసులు
## నేరం ఒప్పుకోకపోతే చంపేస్తామని బెదిరింపులు
## మానవ హక్కుల కమిషన్‌కు బాధితుడు

కరీంనగర్, జూలై 5 (నమస్తే తెలంగాణ) : చేయని దొంగతనం అంటగట్టి తనను చితకబాదారని ఓ గిరిజన యువకుడు శుక్రవారం మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించాడు. డీజీపీకి కూడా ఫిర్యాదు చేశాడు. ఈ ఘటన గత నెలలో జరిగినప్పటికీ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధిత యువకుడికి ప్రజా సంఘాలు అండగా నిలిచి మానవ హక్కుల కమిషన్ దృష్టికి తీసుకెళ్లాయి. బాధితుడి కథనం మేరకు 11వ పేజీలో

5వేల కోట్ల కోసమేనా

# 'ప్రైవేటు'కు?

- 'ఎఫ్‌ఆర్‌ఎంబీ' కోసం మోకరిల్లిన రాష్ట్రం?
- ప్రజా ప్రయోజనాలు కేంద్రానికి తాకట్టు
- దశలవారీగా డిస్కంలు 'ప్రైవేట్' పరం?
- ఇదే విషయంపై కేంద్రంతో సీఎం చర్చలు?
- నిన్న సింగరేణి.. నేడు వెలుగుల విద్యుత్తు!

హైదరాబాద్, జూన్ 5 (నమస్తే తెలంగాణ) : సింగరేణి బొగ్గు బ్లాకుల వేలానికి.. పచ్చ జెండా ఊపి వారం తిరక్కముందే విద్యుత్తు వ్యవస్థను అదానీ కంపెనీకి అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధపడిందని, ప్రభుత్వ సంస్థలు ఒక్కొక్కటిగా ప్రైవేట్‌పరం చేసేందుకు రేవంత్‌రెడ్డి సర్కారు కంకణం కట్టుకున్నదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.



పంపిణీ సంస్థల్లో ఫ్రాంచైజీ వ్యవస్థకు విద్యుత్తు సవరణ బిల్లులో కేంద్రం అవకాశం కల్పించింది. ఈ బిల్లును అమలు చేస్తే ఎఫ్‌ఆర్‌బీఎం (ఆర్థిక బాధ్యత, బడ్జెట్ నిర్వహణ చట్టం)తో సుమారు రూ.5 వేల కోట్ల రుణం తీసుకునే అవకాశాన్నిచ్చింది. అయితే, తెలంగాణ 8వ పేజీలో